# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం | ఫిబ్రవరి 09 | 2023 | పేజీలు 09




ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ

## పాదయాత్రకు నీరాజనాలు.

• ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముగింపు సభకు విశేష స్పందన.

04

విద్యార్థిపై టీచర్ ఆగ్రహం

బెత్తంతో బడిత పూజ


# బాదుడే బాదుడు..!

- చిన్నారికి గాయాలు - ఉన్నతాధికారులకు ఫిర్యాదు









పసి మొగ్గలకు విద్యాబుద్ధులు నేర్పించి పలువురికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థు ల పాలిట కర్కసంగా మారాడు. సరిగ్గా చదువుకోలేదన్న కారణంగా ఆ విద్యార్థిని చావబాదడం కల కలం రేపింది. విషయం కాస్తా ఆలస్యంగా చిన్నారి తల్లిదండ్రులకు తెలియడంతో వారు కంట తడి పెట్టారు. ఇదే విషయంపై ఆ ఉపాధ్యాయుడుని నిలదీసేందుకు వెళ్ళగా అప్పటికే పాఠశాలకు తాళం పడింది. చేసేదిలేక తమకు జరిగిన అన్యాయాన్ని మండల, జిల్లా విద్యాధికారుల దృష్టి తీసుకువెళ్లామని తల్లిదండ్రులు మీడియా ఎదుట వాపోయారు.

ముదిగుబ్బ ఫిబ్రవరి 8, మనం న్యూస్ :

వివరాల మేరకు ముదిగుబ్బ మండలం, నాగులగుబ్బల గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన రాజు కుమారుడు కృష్ణ కాంత్ నాయుడు అనే తొమ్మిదేళ్ల విద్యార్థి ఇదే పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే బుధవారం తన ఇంటి నుంచి పాఠశాలకు చదువుకునేందుకు వెళ్లాడు. అయితే ఉపాధ్యాయుడు విద్యార్థిని సక్రమంగా చదువుకోలేదని మందలించాడు. అంతటితో ఆగకుండా తన ఆగ్రహాన్ని, ఆక్రోశాన్ని చిన్నారిపై ప్రదర్శించాడు. బెత్తంతో విచక్షణా రహితంగా చితకబాది గాయపరిచాడు. విద్యార్థి చెంపకు, భుజానికి, చెవికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని చిన్నారి ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో చెప్పి బోరున విలపించాడు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి చూడగా అప్పటికే పాఠశాలకు తాళం వేయడంతో చేసేదిలేక ఎంఈఓ తో పాటు జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. లేకలేక కలిగిన బిడ్డను అపురూపంగా చూసుకుంటున్నామని కానీ విద్యాబుద్ధులు చెప్పాల్సిన అయ్యవారే ఈ విధంగా చితకబాటడం మా హృదయాన్ని కలిచివేసిందని ఆవేదన చెందారు. గతంలో కూడా ఈ టీచరు పిల్లలను తరచూ చితక బాడడం పరిపాటిగా మారిందని బాధితులు చెప్పడం వివాదాస్పదంగా మారింది. ఇలాంటి ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





## 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న...

- పిజెఆర్ శ్రీశైలం పాదయాత్ర...!

అనంతపురం బ్యూరో ఫిబ్రవరి 8, మనం న్యూస్ :

గుంతకల్ నియోజకవర్గానికి చెందిన పీజేఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి అనంతపురం నుండి శ్రీశైలం వరకు ఫిబ్రవరి 3న అనంతపురం తపోవనం నందు బయలుదేరిన శ్రీశైలం పాదయాత్ర బుధవారం ఆరవ రోజుకి చేరుకొని 100 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.

02

## పేదలకు ఒక న్యాయం.. ధనికులకు మరో న్యాయమా!?

• పేదలందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి

• కబ్జాదారుల చెర నుండి రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కాపాడాలి

• తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిసెలు వేసి సిపిఎం నిరసన

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 8, మనం న్యూస్ :

పేదలకు ఒక న్యాయం, ధనికులకు మరో న్యాయమా అంటూ ప్రభుత్వ, రెవెన్యూ అధికారుల తీరుపై సిపిఎం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక అనంతపురం





తహసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం పై నిరసనగా గుడిసెలు వేసి వినూత్నంగా

మిగతా 02 ▸▸



ఖాళీ బిందెలతో

## నిరసన తెలిపిన మహిళలు

ఎన్ని సార్లు మొర పెట్టుకున్న అధికారులు, పాలకులు పట్టించుకుంటే ఒట్టే

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు డిమాండ్

02

# పేదలకు ఒక న్యాయం.. ధనికులకు మరో న్యాయమా!?





మొదటి పేజీ తరువాయి

నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు పేదల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ధనవంతులకు ఒక న్యాయం- పేదలకు ఒక న్యాయంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్నాయని విమర్శించారు .పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలు చెందడం లేదని రాజకీయ నాయకులకు , రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను యదేచ్ఛగా వెంచర్లు వేసి లక్షల రూపాయలకు అమ్ముతున్న అధికారులకు ఏమాత్రం చలనం లేదని విమర్శించారు. కొంతమంది అధికారులు పేదల పట్ల అనుకూలంగా ఉన్న అధికారులపై రాజకీయ వత్తిళ్ల కారణంగా వారు సైతం నిజాయితీగా పని చేయలేక పోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అనంతపురం లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారి పైన క్రిమినల్ చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ గుడిసెలు వేసిన స్థలాలకు వచ్చి మీరు చేస్తున్నటువంటి ఆందోళనలో న్యాయమైనదని రెండు రోజుల లోపల ప్రభుత్వ స్థలము గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్ మసూద్, బాబు, వలీ, వెంకటేష్, నాగభూషణం, బాబా , ఇర్ఫాన్,ఏ టి ఎం నాగరాజు ఎంపీటీసీ సభ్యురాలు రమీ జాభీ, ఎన్టీఆర్ శీన, ప్రసాదు, రాజు, గఫూర్, ఎర్రి స్వామి ,మున్ని,శివ, రామాంజి, ఇస్మాయిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వీరా ఇచ్చిన తేనేటివిందుకు రాప్తాడు ఎమ్మెల్యే

**పామిడి, ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**

స్థానిక మండల పరిధిలోని మాజీ ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ వీరా అతని కుమార్తె ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత పామిడి వైఎస్ఆర్పి నాయకులు ఇచ్చిన తేనేటివిందుకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు ఆయనకు పూలతో భారీ జన సంద్రం మధ్య స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి మరికొంతమంది జిల్లా పెద్దలు పామిడి వైఎస్ఆర్పి నాయకులు మరియు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మన వైఎస్ఆర్పి పార్టీ బలోపేతానికి భారీగా మనమందరం ప్రతి ఒక్కరం కృషి చేయాలని గడపగడపకు మనమందరం వెళ్లి మన పార్టీని ముందంజలో నడపాలని కోరుతున్నానన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**పామిడి ఫిబ్రవరి 08(మనం న్యూస్) :**

స్థానిక మండల పరిధిలోని దేవరపల్లి గ్రామానికి చెందిన నాగయ్య .అనే వ్యక్తి నిన్నటి దినమున పొలం పనుల నిమిత్తం తను సాగు చేస్తున్న పత్తి పంట దగ్గరికి వెళ్లి మద్యం బాటిల్లో క్రిమిసంహారక మందు కలుపుకొని తాగి బలవన్మరణానికి పాల్పడినట్టు అంటున్నారు . ఇతను నిన్న చనిపోయాడా లేక ఉదయం చనిపోయాడా అనే కారణాలు తెలియరాలేదు. ఇవాళ ఉదయం సుమారు 11 గంటల 30 నిమిషాల ప్రాంతంలో అటుగా వెళుతున్న గొర్రెలు కాపరి చూసి స్థానికులకు సమాచారం అందించాడు.కుటుంబ వ్యక్తులు మాత్రం మా వారికి ఎలాంటి అప్పులు గాని ఎలాంటి కుటుంబ కలహాలు గాని లేవని ఇది ఎవరో మా వారు అంటే గిట్టని వారు చేసిన కుట్రని మధ్యలో క్రిమిసంహారక మందు కలిపి తాపించి హత్య చేశారని కుటుంబంలోని వారు స్థానికులు అంటున్నారు. దీనికి సంబంధించి పోలీసులకు తెలిసిన సమాచారం ప్రకారం పోస్టుమార్టం నిమిత్తం పామిడి సర్వజన వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు

### లేదంటే రాబోవు ఎన్నికల లో తగు బుద్ధి చెప్పుతామని ప్రజలు ఆగ్రహం



**రాయదుర్గం, ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**

పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు కాలనీకి చెందిన అనంతపురం -బళ్లారి ప్రధాన రహదారిపై వాల్మీకి నగర్ కి చెందిన కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. నిరసన చేపట్టడంతో వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాలనీలో అభివృద్ధి పనులు చేపడతామని తమకు ఓట్లు వేసి గెలిపిస్తే కాలనీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి గెలుపొంది నాలుగు సంవత్సరాలు కావొస్తున్న కాలనీ వైపు సంబంధిత అధికారులు గాని పాలకులు గాని చూసిన పాపాన పోలేదని మండి పడ్డారు. తమను ఓటర్లుగానే గుర్తిస్తున్నారు తప్ప కాలనీలోని సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదంటూ ఆవేదన చెందారు. కాలనీలో కోళాయిలు ఏర్పాటు, వీధిలైట్లు, రహదారులు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని పలుమార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు విన్నవించు కున్న పట్టించుకుంటే ఒట్టు అని అన్నారు.వైసిపి ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి, వార్డ్ కౌన్సిలర్ దేవరాజుకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కరించలేదని వాపోయారు.త్రాగునీటి కోసం ఖాళీ బిందెలు తీసుకొని వేరే ప్రాంతానికి వెళ్లి నీరు తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొంద న్నారు. వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో పాములు సంచరిస్తున్నాయని బిక్కి బిక్కి మంటూ కాలనీలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నా మన్నారు. కాలనీలో రహదారులు లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కాలనీవా సులు కు నచ్చ చెప్పి మున్సిపల్ కమిషన్ వద్దకు పిలుచుకు వెళ్లారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరిం చాలని మున్సిపల్ కమిషనర్ కి విన్నవించారు. ఇప్పటికైనా స్పందించి అధికా రులు పాలకులు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

# 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న... పి జె ఆర్ శ్రీశైలం పాదయాత్ర...!



అనంతరం జీవానంద రెడ్డి మాట్లాడు తూ శ్రీశైలం మల్లన్న ఆశీస్సులతో పాదయాత్ర ఆరవ రోజు ఏడు అడుగుల శివలింగానికి పూలాభిషేకం చేసుకుంటూ పాపిలి మండలం శివారుల నుండి యాగంటి కి 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నామని, 16వ తారీఖున శ్రీ శైలానికి చేరుకుంటామని మహా క్షేత్రంలో పురవీధులలో ఏడు అడుగుల శివలింగానికి పులాభిషేకం చేసి ఉత్సవాలలో పాల్గొని తిరిగి కియో ఫ్యాక్టరీ సమీపంలో శ్రీ కైలాసం నందు ఏడు అడుగుల శివలింగాన్ని ప్రతిష్టిస్తామన్నారు. శ్రీశైలం కి వచ్చిన భక్తుల కోసం మూడు రోజులు అన్న సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఏడు సంవత్సరాలుగా పాదయాత్ర చేస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. రైతన్నలను నిరుద్యోగులను ఆదుకోవాలంటే ఒక చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. నాలుగేళ్ల పాలనలో 40 సంవత్సరాల వెనకకు తీసుకెళ్లిన ఘనత జగన్ కి దక్కిందన్నారు. నాలుగు సంవత్సరాల లో అభివృద్ధి చేసినది ఏమీ లేదన్నారు. ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. శివనామ స్మరణముతో శివ భక్తుల నడుమ ఏడు అడుగుల శివలింగానికి రోజుకు ఒక అలంకరణ చేసి పాదయాత్ర ముందుకు కొనసాగుతుందన్నారు.



# సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అనుమతి కల్పించాలి

### - ఎస్ఎఫ్ఐ, వైఎస్ఆర్ఎస్‌యూ, బీఎస్పీ

**అనంతపురం, ఫిబ్రవరి 8, మనం న్యూస్ :**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు,ఇయర్ వైజ్ మరియు సెమిస్టర్ వైజ్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం,ఎందుకంటే ఇంకా చాలామంది విద్యార్థులు, ఒకటి, రెండు సబ్జెక్ట్స్ మిగిలిపోయాయి,దీంతో వారు డిగ్రీ సర్టిఫికెట్ తీసుకోలేక పోతున్నారు, కావున వారందరిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో వారికి సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అవకాశం కల్పించాలని వీసీ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. నేను ఎన్ఈపి ( నూతన జాతీయ విద్యా విధానం) లో భాగంగా అమలు జరుపుతాను కానీ మీ విజ్ఞప్తి మేరకు నడుచుకోవాలి అంటే కుదరదు 4 వేల మంది కాకపోతే 40 వేలు మంది విద్యార్థులు ఉన్న నాకు సంబంధం లేదు అనే మాట వీసీ గారు అనడం సరైన పద్ధతి కాదు మానవత్వంతో వీసీ గారు పునరాలోచన చేయకుంటే బాధిత విద్యార్థులు అందరిని కలుపుకొని పరిపాలన వ్యవస్థను స్తంభింపజేసి సామూహిక దీక్షకు యూనివర్సిటీలో కూర్చుంటాం అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, వైఎస్ఆర్ఎస్‌యూ నాయకుడు పి. హేమంత్ కుమార్ బీఎస్పీ నాయకులు హరి ప్రసాద్ బాధితవిద్యార్థులు రజిని,చంద్రశేఖర్ , సంజీవ్ నాయక్,రాజశేఖర్, పవన్, ప్రకాష్, మురళి, సుదర్శన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# శిరివరంలో ఉన్నవి వక్ బోర్డ్ ఆస్తులు ప్రైవేట్ వ్యక్తులకు సంబంధం లేదు

## - వక్ బోర్డ్ ఇన్స్పెక్టర్ వెల్లడి





**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 8 :**
లేపాక్షి మండలం శిరివరం గ్రామంలో వక్ బోర్డ్ ఆస్తులు ఉన్నాయని వాటి పట్ల ప్రైవేట్ వ్యక్తులకు ఎలాంటి సంబంధం లేదని గత కొన్ని సంవత్సరాల నుండి వక్ బోర్డ్ రికార్డులో వక్ బోర్డ్ ఆస్తులుగా నమోదు కావడం జరిగిందని జిల్లా వక్ బోర్డ్ ఇన్స్పెక్టర్ గౌస్ మోద్దిన్ పేర్కొన్నారు ఈ, సందర్భంగా గత వారం రోజుల క్రితం శిరివరం గ్రామంలో ఉన్న స్థానిక జామియా మసీద్ ఆవరణంలో కమిటీ ఆధ్వర్యంలో వక్ బోర్డ్ కు సంబంధించిన భూముల్లో చింత చెట్లు ఉన్నాయని వాటి చింతపల సాయాన్ని వేలం వేయడానికి ప్రయత్నించారు. దీంతో కమిటీ సభ్యులకు మరో వర్గానికి చెందిన మైనార్టీల మధ్య ఘర్షణ చోటుచేసుకుని ఇరు వర్గాల వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారు ఈ విషయంపై స్పందించిన వక్ బోర్డు ఇన్స్పెక్టర్ బుధవారం శిరివరం గ్రామాన్ని సందర్శించి వక్ బోర్డ్ ఆస్తులు పరిశీలించి జామియా మసీద్ కమిటీ సభ్యులకు మరో వర్గానికి చెందిన మైనార్టీలకు విడివిడిగా విచారించారు. మైనార్టీల అందరూ ఐకమత్యంగా ఉంటూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని భక్తి మార్గంలో పయనించాలి తప్ప ఘర్షణలకు చోటు ఇవ్వకూడదని ఇరు వర్గాల మైనార్టీలకు ఇన్స్పెక్టర్ సూచించారు. కొన్ని సంవత్సరాల క్రితం ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వక్ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని ముస్లింల అభివృద్ధితోపాటు జామియా మసీద్ నిర్వహణ కార్యక్రమాలు కోసం అప్పట్లో ప్రభుత్వం కొన్ని సాగు భూముల కేటాయించడం జరిగిందన్నారు. వాటి వల్ల వచ్చే ఆదాయంతో జామియా మసీద్ అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు స్థానిక గ్రామంలో వక్ బోర్డు సంబంధించిన సర్వే నంబర్ 193 లో 4.73 సెంట్లు సర్వేనెంబర్ 166 లో 1:05సాగు భూమి కలదు అన్నారు ఈ భూములు ప్రైవేట్ వ్యక్తులకు ఎలాంటి సంబంధం లేదని పక్కాగా వక్ బోర్డు కు సంబంధించిన భూములని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు ఈ విషయంపై పూర్తి నివేదిక ను సంబంధించిన ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు ఈ భూముల వల్ల తరచూ గొడవలు జరుగుతున్నాయని వీటి పట్ల సమగ్ర విచారణ చేసి ముస్లిం మైనార్టీ లు శాంతియుతంగా ఉండేందుకు సహకరిస్తూ నూతన షాది ఖానా నూతనంగా స్మశాన వాటిక స్థలం కావాలని మైనార్టీలో వినతి పత్రం సమర్పించారు.



# చిన్న మూస్టూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం.

## - మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**ఉరవకొండ మండలంలోని చిన్న మూస్టూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వైస్సార్సీపీ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే కాకుండా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. పలువురు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని విశ్వేశ్వరరెడ్డి ఆదేశించారు. ఆయన వెంట మండల వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యను పేదలకు దూరం చేసిన ఘనత జగన్ కే దక్కుతుంది

## - టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిసం రామాంజనేయులు



**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి 08 మనం న్యూస్:**
పేద బడుగు బలహీన వర్గాల కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలందరూ విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూర విద్య కోసం 4923 మందికి రు 364.98 కోట్ల రూపాయలు కేటాయించారు. కానీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరంలోనే దూర విద్యను కేవలం కొంతమందికి మాత్రమే అన్నట్లు 213మంది విద్యార్థులకు కేవలం 19 కోట్లు మాత్రమే కేటాయించడం బడుగు బలహీనంగా లకు విద్యను దూరం చేయడమేనని అన్నారు, బుధవారం వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి అనంతరం తాసిల్దార్ శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా రామంజి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరవిద్య అన్న పేరును తొలగించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకోవడం దళితులను అవమానించినట్లే అని అన్నారు, ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కోసం దూరవిద్యను అందించి నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మోపురి అంజినప్ప, నియోజవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి నరసింహులు, కార్యదర్శి భావన, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, తంగేడు కుంట కిష్ట, దారా శ్రీనివాసులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సర్వ ధర్మ నిలయం ట్రస్ట్ సభ్యులకు అన్నదానానికి విరాళం వితరణ



**రాయదుర్గం, ఫిబ్రవరి 08 మనం న్యూస్:**

సర్వ ధర్మ నిలయం ట్రస్ట్ సభ్యులు భక్తుల అన్నదానం కొరకు విరాళం కోరగా రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ ట్రస్ట్ సభ్యులకు విరాళం అందించారు. బుధవారం బండి కిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్ధప్ప, ఉపాధ్యక్షుడు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్ తో కలిసి రూ.5100లు సర్వధర్మ నిలయం ట్రస్ట్ సభ్యులకు విరాళం అందించారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పేరూరు గ్రామంలో శివపురం రోడ్డులో ఉండు అక్షయ ఈ- టెక్నో స్కూలు నందు ఈనెల 18న శివరాత్రి సందర్భంగా అన్వర్ బాబా వారి ఆరాధన ఉత్సవాలు సభ్యులు తెలిపారు. ఈ ఆరోధనోత్సవాల్లో పాల్గొననున్న భక్తులకు అన్న సందర్భంగా ఏర్పాటు చేయడం కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు ఆ ట్రస్టు మహిళా సభ్యులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులకు వివరించారు. సర్వ ధర్మ నిలయ ట్రస్టు సభ్యులు తెలిపిన విషయాన్ని విన్న వాల్మీకి అధ్యక్షుడు వారికి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అడిగిన తక్షణం అన్నసంతర్పణకు విరాళం ఇచ్చినందుకు బండికిష్టప్పకు కృతజ్ఞతలు తెలుపుతూ వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కష్టపడి ఒక స్థాయికి దిగిన వారు మాత్రమే పలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ రూపకారానికి ఉపయోగపడతారని అలాంటి వ్యక్తుల కోవలోకి నాయకుల బండి క్రిష్టప్ప చేరుతారని ఆ ట్రస్టు సభ్యులు కొనియాడారు.

కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పుణ్య కార్యాలకు విరాళాలు అందిస్తున్న మీకు ఆ భగవంతుడి కృప, ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని వారు తెలిపారు. సహాయం, సహకారం అందించడంలో మీకు మీరే సాటని అన్నదానం, దేవాలయాల పునరుద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణంకు తెలియని వ్యక్తులువచ్చి విరాళం కోరిన వెంటనే కాదు, కూడదు, లేదు అనకుండా విరాళాలందించి పంపే మనసున్న మారాజు గా అందరి మన్ననలు పొందుతున్నారని ఆ ట్రస్టు సభ్యులు తెలిపారు అన్నివిధాల సంపదించేవారు ఎంతో మంది ఉన్నారని ఇతరులకు ఎంతో కొంత సహాయం అందించి ఆదుకోవాలని గుణం కొందరికే ఉంటుందని వారు తెలియజేశారు.

# ఏపీ మార్క్ పెడ్ ఆధ్వర్యంలో పప్పు శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.



**విడపనకల్లు ఫిబ్రవరి 8 మనం న్యూస్ :** విడపనకల్లు మండలంలోని అన్నీ రైతు భరోసా కేంద్రాలలో పప్పుశనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కలెక్టర్, డి ఏ ఓ చంద్రనాయక్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.5335 ఒక క్వింటల్ కు కొనుగోలు ఏపీ మార్క్ పెడ్ ఆధ్వర్యంలో చేపడతారని ఏ ఓపెన్నయ్య తెలిపారు. రైతు భరోసా కేంద్రం వేల్పుమడుగు గ్రామాన్ని విజిట్ చేసి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవద్దని, ఆర్ బీ కేలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



## డోన్ లో అడ్వకేట్ పై జరిగిన దాడిని నిరసిస్తూ

### రాయదుర్గం బార్ అసోసియేషన్ సభ్యులు నిరసన

**రాయదుర్గం, ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**

జనవరి 6 వ తేదీన న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం రాయదుర్గం బార్ అసోసియేషన్ వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లోకానంద మాట్లాడుతూ అడ్వకేట్ పై దాడి శోచనీయమని ప్రభుత్వం ఇలాంటి దాడుల నుండి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని రాయదుర్గం బార్ అసోసియేషన్ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్ రాజేష్ శేషాద్రి (దేవిరెడ్డిపల్లి) మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇలా వరుసగా జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కమిటీ వేసి ఒక చట్టం చేసేందుకు అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ 2021 బిల్లును డ్రాఫ్ట్ చేయడం జరిగింది. ఈ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేసారు.సీనియర్ అడ్వకేట్ మల్లేశప్ప మరియు బార్ అసోసియేషన్ సెక్రెటరీ వన్నూరుస్వామి మాట్లాడుతూ ఇలా దాడికి పాల్పడిన వారు ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే ఈరోజు కోర్టు వర్క్ ను రాయదుర్గం బార్ అసోసియేషన్ బహిష్కరించడం జరిగినదని తెలిపారు.

# ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పాదయాత్రకు నీరాజనాలు.

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముగింపు సభకు విశేష స్పందన.







**తాడపత్రి, ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**

తాడపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండల పరిధిలో చేపట్టిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ పాదయాత్రకు విశేష స్పందన లభించింది. 11 రోజులపాటు అలుపెరుగకుండా ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పాదయాత్రకు తాడపత్రి నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు పలికారు. పెద్దబడుగూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజా సంక్షేమ పాదయాత్రలో అడుగడుగునా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి పూలవర్షం కురిపించారు. ఆయా గ్రామాలలోని మహిళలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పాదయాత్రలో మేము సైతం అనే కథం తొక్కుతూ దారి పొడవునా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి హారతులు, వీర తిలకం దిద్దుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరిస్తూ, ఆయా గ్రామాలలోని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముందుకుసాగారు. 11వ రోజు ముగింపు సభ రోజు పెద్దవడుగూరు మండలంలో బుధవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలు పాల్గొని రాబోయే ఎన్నికలలో తాడపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని ప్రజలు జేజేలు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలుపరచిన ఘనత కూడా సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని అనంతపురం ఎమ్మెల్యే వెంకటరామ్ రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , రాష్ట్ర విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు పైల నరసింహయ్య, ఆయా మండలాల జెడ్పిటిసి లో ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు కార్యకర్తలు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పెనుకొండ రూరల్ ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**

మండల పరిధిలోని ఇస్లాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఎస్సై రమేష్ బాబు తెలిపిన వీరాల మేరకు ఇస్లాపురం గ్రామానికి చెందిన గొల్ల గోపాల్ 36 తరచూ కడుపునొప్పితో బాధపడుతుండేవాడు బుధవారం కడుపు నొప్పి తీవ్రం కావడంతో మనస్థాపానికి గురై గ్రామ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు గ్రామస్తులు కనుగొని ఎస్సై రమేష్ బాబుకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడికి భార్య అలివేలమ్మ నలుగురు కుమార్తెలు ఉన్నారు ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి నివాళులర్పించి అత్యంక్రియల కోసం ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు తెలుగుదేశం పార్టీ నాయకులు టీవీ ఆంజనేయులు త్రివేంద్ర నాయుడు బాబుల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.



## శ్రీ తిప్పేరుద్ర స్వామి దేవాలయంనకు రూ 35 వేలు విరాళం

### - సమాజ సేవకుడు హలుకూరు కాంతారాజు

**అమరాపురం,ఫిబ్రవరి 08,మనంన్యూస్:**

అమరాపురం మండలంలోని హలుకూరు పంచాయతికి చెందిన కాచికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ తిప్పేరుద్రస్వామి దేవాలయంనకు సమాజ సేవకుడు,కుంచిటివక్కలిగా సముదాయం నాయకుడు,వైసిపి నేత హలుకూరు కాంతారాజు తనవంతు సహాయంగా రూ 35 వేలు విరాళం అందించి ఆదర్శంగా నిలిచాడు.కాచికుంట గ్రామస్తుల విన్నపం మేరకు దేవాలయంనకు విరాళం అందించినట్లు కాంతారాజు తెలిపాడు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు విరాళం దాతకు శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొిచికారు హనుమంత రాయప్ప, నాగభూషణ్, రమేష్, తిమ్మప్ప, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చిరుహాసిని" హెూండా షోరూం ప్రారంభం..

### - షో రూమ్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరులు మాలగుండ్ల మల్లికార్జున...

**గోరంట్ల ఫిబ్రవరి 8 మనం న్యూస్ :** అనంతపురం మండలం కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి కుమార్తై అయిన బోనగిరి చిరుహాసిని పేరుతో గోరంట్ల పట్టణం చిత్రావతి బిడ్జి పక్కన అరుణారెడ్డి కాంప్లెక్స్ లో హెూండా షోరూంను శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ సోదరులు మాల గుండ్ల మల్లికార్జున పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలోని సామాన్య ప్రజలందరికి సరసమైన ధరలతో ఉండే విధంగా చిరుహాసిని హెూండా షోరూంలో బైకులను అందుబాటులో ఉంచడం జరిగిందని, హెూండా సంబంధించిన ద్విచక్ర వాహనాలు ఇక్కడ సరసమైన దరలకు దొరుకుతాయని ఆయన తెలిపారు. ఈ షోరూం ప్రారంభోత్స కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప యాదవ్, పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రంగారెడ్డి, కమ్మవారిపల్లి నారాయణరెడ్డి, గుమ్మయ్య గారిపల్లి మలి రెడ్డి, నరసింహారెడ్డి (సమర ) తదితర పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేస్తాం : ఆర్డిఓ భాగ్యరేఖ

**ఓబుల దేవర చెరువు, ఫిబ్రవరి08 మనం న్యూస్:**

అర్హత ఉండి సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి అసైన్మెంట్ కమిటీలు పట్టాలు మంజూరు చేస్తామని ఆర్డిఓ భాగ్యరేఖ తెలిపారు, బుధవారం ఆమె స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న అసైన్మెంట్ కమిటీలో అర్హత ఉండి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీధర్, వీఆర్వోలు సచివాలయసర్వేర్లు పాల్గొన్నారు



## పరిశీలకుడు అశోక్ కుమార్ ను సన్మానించిన వైసిపి నేత బోజేగౌడ

**మడకశిర,ఫిబ్రవరి 08,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం వైసిపి పరిశీలకుడు పోకులఅశోక్ కుమార్ ను అగళి మండలం వైసిపి నాయకుడు తొనసనపల్లి బోజే గౌడ శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించాడు. మడకశిర పట్టణంలోని నిర్వహించిన నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారతుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన పరిశీలకుడిని బోజే గౌడ్ ప్రత్యేకంగా కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో అగళి మండలం వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**- ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి**



**బళ్లారి, ఫిబ్రవరి 08, మనం ప్రతినిధి :**
ఒక ఎమ్మెల్యేగా తనకు ఉన్న దేయ్యాన్ని సంపూర్ణంగా, ముగించడంతోపాటు, తన అధికార అవధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని బళ్ళారి సిటీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని పదవ వార్డు రాణి తోట ఏరియాలో పేద కుటుంబాలు 650 ఇంటి స్థలాల హక్కు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఓట్లు వేసి గెలిపించారని, అందుకు ప్రతిఫలంగా తాను తన అధికార అవధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేరేందుకు శ్రమించానన్నారు. రాష్ట్ర మంత్రి బి శ్రీరాములు, తాను కలిసి ఎన్నో పథకాలను ప్రజల దగ్గరికి చేర్చుమన్నారు. ఇంతటి గురుతర బాధ్యతను ముగించేందుకు సహకరించిన ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిహ క్కుపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిజెపి యువ నాయకుడు కోనంకి తిలక్ కుమార్‌తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎంపీపీ



**కూడేరు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బండారు గోపాల్ నూతన గృహప్రవేశానికి ఎంపీపీ నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవేంద్ర గంగాధర సింగిల్ విండో చైర్మన్ గంగాధర మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు పెట్టిన ఆంక్షలు ఎత్తి వేయాలి



**గుంతకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్ పవన్ కుమార్ గౌడ్ విదేశీ విద్య పై ఆంక్షలు ఎత్తి వేయాలని ర్యాలీ నిర్వహి0చి ఎమ్మార్వోకీ వినతిపత్రం అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్. విగ్రహానికి పూలమాలవేశారు. పట్టణ టీడీపీ పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు విదేశీవిద్య అనేక ఆకాంక్షలు నిరసనగా ర్యాలీతో వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అనేక ఆ0క్షలు పెట్టి పేద విద్యార్థులు పథకంకు అర్హతలు లేకుండా, విదేశీ విద్యకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద బలహీన వర్గాల విద్యార్థులు ఇతర దేశాల్లో చదువుకోవడానికి విదేశీ విద్య పథకం తెచ్చి ఏలాంటి షరతులు లేకుండా 4923 మంది బీసీ, ఎస్సి, ఎస్టీ, ఓసీ, మైనార్టీ పేద విద్యార్థుల కోసం విదేశాల్లో చదివించారన్నారు. జగన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక అనేక షరతులు పెట్టి ఈ 4సంవత్సరాలో కేవలం 213మంది విద్యార్థులకు ఇచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. అలాగే చదువు పూర్తి అయినా విద్యార్థులకు స్కాలర్ షిప్ అందక కాలేజ్ యాజమాన్యం సర్టిఫికెట్ ఇవ్వలేదని దీంతో విద్యార్థులు నిరుద్యోగులకు మిగిలిపోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ రామయ్య, టి. కేశప్ప, తలారి మస్తానప్ప, జింకల జగన్నాథ్, పాల్ మల్లికార్జున, లాయర్ ప్రతాప్, ఫజులు, వాల్మీకి రాము, మంగళి లక్ష్మీ నారాయణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్న, ఎం.రామాంజినేయులు, మల్లేష్, రంజాన్, బి.లక్ష్మి, సుజాత, జయమ్మ, మాదన్న, డి రామాంజినేయులు, బాబు, చిన్ని, సుధ, చికెన్ జగన్, నల్గొండ బాబు, నెలగొండ సుంకన్న, కృష్ణ, నాయక్, చంద్రయ్య, నాగరాజు, అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర స్థాయి దళిత మోర్చా కార్యవర్గ సభ్యురాలికి అవమానం

**కూడేరు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
దళిత మహిళలు అడుగడుగునా అవమానాలను ఎదుర్కొం టున్నారు. తాజాగా ఆదివారం కూడేరు మండలంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ఉరవకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎస్సి దళిత మోర్చా కార్యవర్గ సభ్యురాలైన కొట్టం జయలక్ష్మి కి అవమానం ఎదురైంది. స్థానికంగా కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మి బీజేపీ పార్టీలో చురుకైన దళిత మహిళా నాయకురాలు. పార్టీని బలోపేతం చేయడం కోసం కష్టపడుతున్న ఈమెను రాష్ట్ర స్థాయి నాయకులు గుర్తించి రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఇది మింగుడు పడని నియోజకవర్గ స్థాయి నాయకులు, నాయకురాళ్లు ఆదివారం జరిగిన సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిపించి సభావేదిక మీదకు పిలవకుండా కనీస గౌరవం ఇవ్వకుండా అవమానించారు. ఈ విషయమై పార్టీ పెద్దలతో పార్టీలో రెడ్డి సామజిక వర్గానికి చెందిన వారికే పెద్ద పీట వేస్తున్నారని ఎస్సీ వర్గానికి చెందిన వారిని పట్టించుకోవడం లేదంటూ తను కన్నీటి పర్యంతమైనది. విషయం తెలుసుకున్న పార్టీ దళిత కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

# పశు యజమానులకు అవగాహన సదస్సు



**రాయదుర్గం, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో డాక్టర్ ఎ.శిరీష, ఏహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశు యజమానులకు ప్రస్తుత సీజనల్ (సకాల) వ్యాధులపై ప్రజలకు డాక్టర్ ఎ.శిరీష అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వ్యాధులపై, అనారోగ్యానికి గురి అయిన పశువులను, గొర్రెలను, మేకలను, పరీక్షించి వాటికి రోగ నివారణ కొరకు తగు మందులు అందించారు. అలాగే పశువుల యజమానులకు సెక్స్ సోర్ట్ సెమెన్ గురించి వివరించి వాటికి సంబందించిన వ్యాక్సిన్ గురించి చెప్తూ, దాని యొక్క ధర ఇతర రాష్ట్రాల్లో 1350 రూపాయలు, పశువుల యజమానులకు అయితే 500 రూపాయలు చెల్లిస్తే మిగిలిన 850 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ప్రజలకు తెలిపారు. సెక్స్ సోర్ట్ సెవెన్ పనిచేయని ఎడల నేరుగా పశువుల యాజమాన్యం అకౌంట్లోకి తిరిగి 500 రూపాయలు ప్రభుత్వమే నేరుగా జమ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, పశువులు, గొర్రెలు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ మాజీ అధ్యక్షులు కేకేపీలోకి చేరిక

**బళ్ళారి, ఫిబ్రవరి 08, మనం ప్రతినిధి :**
జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు, బిజెపి నాయకులు సిరిగేరి గ్రామానికి చెందిన, శ్రీమతి దుర్గమ్మ రామచంద్రప్ప గాలి జనార్దన్ రెడ్డి నూతనంగా స్థాపించిన కళ్యాణ కర్ణాటక ప్రగతిపక్ష పార్టీలోకి చేరారు. బళ్లారిలోని గాలి జనార్దన్ రెడ్డి నివాసానికి తరలి వెళ్లి శ్రీమతి లక్ష్మీ అరుణ గాలి జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీమతి లక్ష్మీ అరుణ వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. తమ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు అయిన పార్టీ అభివృద్ధి కోసం శ్రమించాలని కోరారు. అనంతరం బిజెపి నాయకుడురామచంద్రప్ప మాట్లాడుతూ, తన భార్య జిల్లా పంచాయతీ అధ్యక్షురాలుగా ఎంపిక అయ్యేందుకుఆ రోజుల్లో మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. జిల్లా అభివృద్ధిని ఆకాంక్షించే గాలి జనార్దన్ రెడ్డి పార్టీలో చేరడం వల్లప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తమ భావిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో తాలూకా ప్రముఖుడు ధరప్ప నాయక్ లతోపాటుపలువురు అభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్ఐ



**గుంతకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెల్ ఫోన్ లకు వచ్చే వివిధ రకాల యాప్‌ల వలన నష్టపోతారని గుంతకల్లు రూరల్ ఎస్ఐ కే.సురేష్ అన్నారు. గుంతకల్లు రూరల్ ప్రాంతానికి చెందిన సందీప్ కుమార్ అనే ఇంటర్మీడియట్ కంప్లీట్ చేసిన నిరుద్యోగి యువకుడు మొబైల్ ఫోన్లో వచ్చిన లోకల్ యాప్ ద్వారా పార్ట్ టైం జాబ్ కొరకు అప్లై చేసుకున్నాడన్నారు. వారి నుండి మీరు పార్ట్ టైం ఉద్యోగానికి సెలెక్ట్ అయినారన్నారు. మీ ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ నెంబరు ఓటిపి చెప్పమనగానే ఆ నిరుద్యోగి చెప్పడంతో అతని పేరు మీద సైబర్ నేరగాళ్లు క్యాష్ యు యాప్ ద్వారా లోను తీసుకున్నారన్నారు. ఈ మొబైల్ నెంబరు ఈ నిరుద్యోగి కావడం చేత ఆ యాప్ కు సంబంధించిన ప్రతినిధులు మీరు మా దగ్గర లోన్ తీసుకున్నారు. ఆ లోన్ రికవరీ చేయమని ఇతనికి పదేపదే ఫోన్ చేయడం చేత ఆ నిరుద్యోగి విసుకు చెంది సైబర్ నేరాల పరిష్కార లైఫ్ లైన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. అది మా దృష్టికి వచ్చిందని ఇలాంటి లోకల్ యాపులు ద్వారా సైబర్ నేరాల పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలని, మీ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ నఉబర్, పాన్ కార్డు, ఆధార్ వివరాలను ఫోన్ కొచ్చే ఓటిపి వివరాలను ఎవ్వరికీ ఇవ్వకూడదని జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు.

# వైఎస్సార్ భీమా నగదు అందజేత


**గుంతకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
పట్టణంలోని 25వ వార్డుకి చెందిన ఎరుకుల శ్రీకాంత్ డిసెం బర్ 25న రోడ్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారి భార్యకు వైయ స్సార్ బీమా కింద రూ.5లక్షలను ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి వారి కుటుం బ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేయింగ్ బాబు, నూర్ నిజామీ, జింకల రామాంజనేయులు, మార్కెట్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.



విద్యార్థులలో వైజ్ఞానికతను పెంపొందించేందుకు..

# సైన్స్ ఎగ్జిబిషన్‌లు దోహదపడతాయి

**సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ఏ కోరి - పీవీకేకే డిప్లొమా కళాశాలలో.. 'స్వాధ్యాయ - 2023' సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం**





**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** స్థానిక పీవీకేకే డిప్లొమా కళాశాలలో 'స్వాధ్యాయ-2023' పేరిట మూడు రోజుల సైన్స్ ఎగ్జిబిషన్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చాన్సలర్ ఆచార్య ఎస్ఏ కోరి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్ఏ కోరి మాట్లాడుతూ.. విద్యార్థులలో వైజ్ఞానిక అభిలాషను, అన్వేషణా దృక్పథాన్ని పెంపొందించుటకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా నవ నూతన యువ మేధస్సును కళాశాలలు ప్రోత్సహించాలని, వ్యవసాయ, ఆటోమొబైల్స్, పారిశ్రామిక, రవాణా ఇలా ఎన్నో రంగాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు-విద్యార్థి దశలోనే 'ఎందుకు' అన్న ప్రశ్న వేసుకోవటం వల్ల జనించిన నూతన అవిష్కరణలేనని, వాటి నేడు మనకు ఎన్నో సౌకర్యాలు సమకూరాయని తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కించాలని ఆకాంక్షించారు. డిప్లొమా విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. కాలేజి ప్రిన్సిపాల్ జీఎన్ఎస్ వైభవ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం స్వాధ్యాయ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని, ఇక్కడ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు రాష్ట్ర స్థాయి పోటీలలో బహుమతులు సాధిస్తున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 150కి పైగా నమూనాలు ప్రదర్శనకు వచ్చాయని తెలిపారు. వీటిని చూడడానికి దాదాపు 2వేల మందికి పైగా వివిధ కాలేజి, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విచ్చేస్తున్నారని తెలిపారు. 'స్వాధ్యాయ – 2023' లో ముఖ్య నమూనాలు : అల్ట్రా సోనిక్ సెన్సార్ సహాయంతో డ్రైవర్ లేకుండా నడిచే సెల్ఫ్ డ్రైవింగ్ కార్, ప్రత్యేకంగా అంబులెన్స్‌ల కోసం ఆటోమాటిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం, స్మార్ట్ టెక్నాలజీ సహాయంతో అగ్రో ఆక్వా మానిటర్ సిస్టం, నదుల నీటి పారిశుధ్యానికి రివర్ క్లీనింగ్ బోటు, ప్లాస్టిక్ నుంచి ఎలక్ట్రిక్ విద్యుత్ ఉత్పత్తి పరికరం, పూర్తీ సోలార్‌తో పనిచేసే గ్రాస్ కటర్, ఛార్జింగ్ కోసం 12వీ డీసీ నుండి 240 వీ ఏసీగా మార్చే పరికరాలు మొదలగు నమూనాలు సందర్శకులను అబ్బురపరుస్తున్నాయి.

కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, బాలాజీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, పీవీకేకే ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్‌బాబు, డీన్ సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న నారాయణ కళాశాలపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ఐఓ సురేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్‌స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమాఖ్య సురేష్ యాదవ్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృద్విలు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో భవ్యశ్రీ విద్యార్థిని ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోందని ఫీజు చెల్లించడం ఆలస్యమైందని యాజమాన్యం వేదింపులకు గురి చేశారన్నారు. రూ.12,820 చెల్లించాల్సి ఉండగా విద్యార్థి తల్లిదండ్రులు వెంటనే రూ.10 వేలు చెల్లించారని గుర్తు చేశారు. కేవలం 2,820 రూపాయలు చెల్లించాల్సి ఉండడంతో ప్రతిరోజు విద్యార్థినిని తోటి విద్యార్థుల ఎదుట వేధించారని, దీంతో మనస్థాపానికి గురై కళాశాల భవనం పైనుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిం దని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయి పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరులో చికిత్స అందిస్తున్నారన్నారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్,నాయకులు ఆనంద్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులను విస్మరించొద్దు..

- పాదయాత్ర హామీ మేరకు రాజకీయ ప్రాధాన్యత..
- తాళిబొట్టుపై అధికార జీవోను ఇవ్వండి
- సీఎం జగన్‌కు పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ బాబు వినతి..



**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నాయీ బ్రాహ్మణులకు దేవాలయ ట్రస్టులలో సభ్యులుగా అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ బాబు పేర్కొన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విశ్వ బ్రాహ్మణులను విస్మరించొద్దని, పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అలాగే సీఎం అయిన వెంటనే చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులకు తాళిబొట్టు అధికారాన్ని కల్పించే విధంగా జీవో ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మూడున్నర సంవత్సరం పూర్తయినందున ఇక ఆలస్యం చేయకుండా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భాస్కర్ బాబు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## అసైన్డ్ భూచట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**దళితులను మోసం చేస్తే ఉద్యమిస్తాం..**
**వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్**



**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** దళితుల జీవనంలో అభివృద్ధి ఆత్మ గౌరవ హెూదాను కల్పించేందుకు 1977 సంవత్సరంలో ఎస్ఆర్ శంకర కమిటీ ద్వారా అసైన్ భూచట్టం తీసుకొచ్చారు. ఆ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల భూములకు రక్షణ కవచంగా ఉన్న ఈ చట్టాన్ని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దళితుల భూములను ఆక్రమించుకున్న ప్రైవేట్ విద్యాలయాలు పరిశ్రమల యాజమాన్యాలతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి కుమ్మక్కై అసైన్డ్ చట్టాన్ని సవరించి దళితులను మోసం చేశారన్నారు. పురుషోత ముఖ్యమంత్రి కూడా అసైన్ భూచట్టానికి మరోసారి తూర్పుపొడుస్తూ దళితుల భూములపై హక్కు కోల్పోయేలా కుట్ర పన్నుతున్నారన్నారు. దళిత ఓట్లతో గద్దెలెక్కి.. ఇప్పుడు దళిత భూములను లాగేసేందుకు పన్నుతున్న పన్నాగాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని మందల రమేష్ హెచ్చరించారు.

## అప్పుల ముఖ్యమంత్రి అభివృద్ధి ఎక్కడ ?

- పథకాల పేరిట రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్న సీఎం
- పరిశ్రమల స్థాపన.. ఉపాధి కల్పన లేక యువత అధోగతి పాలు
- జనసేనతోనే మార్పు సుసాధ్యం..
- జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** అప్పుల ముఖ్యమంత్రి అభివృద్ధి ఎక్కడ అని రాష్ట్ర యువత ప్రశ్నిస్తోంది. పథకాల పేరిట రాష్ట్రాన్ని దివాలా తీయించే ప్రయత్నం చేస్తున్న ఈ ముఖ్యమంత్రికి సరైన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేక అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను పన్నుల నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల స్థాపన.. ఉపాధి కల్పన లేక లక్షలాదిమంది యువత భవిష్యత్తు అగమ్య గోచరమై అధోగతి పాలవుతున్న వైసీపీ ప్రజా ప్రతినిధులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. క్యాబినెట్ మంత్రులు తమ శాఖల అభివృద్ధి గురించి మాట్లాడకుండా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించేదుకే పరిమితం కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దురదృష్టమన్నారు. కేవలం గత తొమ్మిది నెలల్లో ఈ ప్రభుత్వం 55,555 కోట్లు కాగా.. రోజుకు 205.759 కోట్లు అప్పు చేస్తుండగా, అందుకు రోజుకు ప్రజల సొమ్ముతో 65 కోట్ల వడ్డీ కడుతుంటే ఈ వైసీపీ పాలనలో ఇంకా రాష్ట్రం ఎప్పుడు బాగుపడుతుందన్నారు. చిత్తశుద్ధి నిజాయితీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యం అవుతుందని భవాని రవికుమార్ పేర్కొన్నారు.

రామగిరి మండలంలో..

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

**ఎమ్మెల్యే గ్రామానికి వచ్చిన మరుసటి రోజే చేరికలు**

**ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్**



**అనంతపురం, ఫిబ్రవరి 8 మనంన్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి రామగిరి మండలం కొండాపురం పంచాయతీ పరిధిలోని రెడ్డివారిపల్లికి చెందిన వైసీపీ నాయకులు షాక్ ఇచ్చారు. నిన్నటి రోజు ఆయన ఇదే గ్రామంలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీపై ఆరోపణలు చేస్తూ.. వైసీపీతోనే అభివృద్ధి సాధ్యమంటూ కబుర్లు చెప్పారు. ఇది జరిగి 24గంటల గడవక ముందే అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యేకి గట్టి షాక్ ఇచ్చారు. గ్రామానికి చెందిన గంగుల రామాంజన రెడ్డి, పంచాయతీ 8వ వార్డు మెంబెర్ నాగరాజు కుటుంబాలు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని పరిటాల స్వగృహానికి వచ్చిన వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి సునీత, శ్రీరామ్ వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకుల విధానాలతో విసిగిపోయే తాము పార్టీలో చేరినట్టు రామంజనరెడ్డి, నాగరాజు తెలిపారు. టీడీపీతోనే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అన్నారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు చేస్తున్న పనులకు సొంత పార్టీ కార్యకర్తలు విసిగిపోతున్నారన్నారు. ఇంకా ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మరిన్ని వలసలు చూస్తారన్నారు.

# విదేశీ విద్యను దూరం చేసిన ముఖ్యమంత్రి జగన్

**గోరంట్ల, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ.. పుట్టపర్తి జిల్లా కలేక్టర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు డిఆర్ఓ కొండయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. సంపన్న వర్గాలతో సమానంగా బడుగుబలహీన వర్గాల వారందరికీ కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసిందని, ఐదేళ్లలో బీసీ, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు 10 లక్షల చొప్పున రూ.364 కోట్లు ఆర్థిక సహాయం అందించామని, అప్పటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా 20 లక్షలతో విదేశీ విద్యా అందిస్తామని హామీ ఇచ్చి,మెనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేల మందికి విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. కానీ నేడు 213 మందికి రూ.19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటనలిచ్చారు. జగన్



రెడ్డి అంబేద్కర్ పేరును కూడా తీసివేసి నిస్సిగ్గుగా తనపేరు పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సాధికారత అధ్యక్షులు బి.రామాంజ నేయులు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కొడపగాని పల్లి శివ, జిల్లా వాల్మీకి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు, పుట్టపర్తి నియోజకవర్గం యువత ప్రధాన కార్యదర్శి మనోహర్ (మాల), కప్పల బండ సర్పంచ్ పెద్దన్న, యనమలపల్లి శీనన్న, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి రామచంద్ర, నారేపల్లి పెద్దలప్ప కర్ణాటక నాగపల్లి శ్రీరాములు,బి నవీన్ కుమార్ ,ధూపం పల్లి కేశప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుంటి మద్ది రంగయ్య, గోరంట్ల మండల టిడిపి నాయకులు వాల్మీకి బోయ సాధికారత సమితి రాష్ట్ర మెంబర్ బెల్లాలచెరువు చంద్ర, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమాల జయరామ్, దేవాంగం శ్రీనివాస్, మామిడికాయల హరిప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ని మరొక్కసారి దీవించండి : ఎమ్మెల్యే



**అమరాపురం, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
ప్రజల బాగోగులకోసం నిరంతరం పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతిఒక్కరు మరొక్కసారి నిండు మనసుతో దీవించాల్సిందిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కోరారు. మండల పరిధిలోని బసవనపల్లి పంచాయతీ హనుమంతనపల్లి గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళినిలకు వైసిపి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిస్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్సీపి స్థాపించినప్పటినుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్ ప్రజల బాగోగులకోసం నిరంతరం శ్రమిస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి మరొక్కసారి సిఎం చేసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వారక్క నరసింహ మూర్తి, ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ, సర్పంచ్, తదితర ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, పలుశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీలకంఠాపురం ఎల్‌వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**మడకశిర, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్వి ప్రసాద్ కంటి పరీక్షా కేంద్రంలో విజన్ టెక్నీషియన్, విలేజ్ కోఆర్డినేటర్, ఏఎన్ఎం శిక్షణకోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బుధవారం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 20 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 11 మంది ఎంపిక అయ్యారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాదులో ఏడాది పాటు శిక్షణ



ఇస్తూ వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు నెలకు రూ 1000 చొప్పున స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. శిక్షణపూర్తి చేసుకున్న అభ్యర్థులకు అదే ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మడకశిర ప్రాంతంలోని నీలకంఠాపురం గ్రామంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేయడంతో అనంతపురం, సత్యసాయి జిల్లాలతోపాటు కర్ణాటక సరిహద్దులోని గ్రామాల ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంతుంది. ముఖ్యంగా నిరుపేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్ చేయడంతో ఆర్థిక స్తోమతలేని నిరుపేదలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఒక వరంగా తయారైందని చెప్పవచ్చు. మరో వైపు గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఎంతో అనుకూలమైంది. మడకశిర ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని నీలకంఠాపురంలో ఏర్పాటు చేయడం అన్ని వర్గాల ప్రజల్లో వర్షాతిరేకలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

# నారాయణ కళాశాలలపై కేసులు నమోదు చేయండి : ఏఐఎస్ఎఫ్

**గుంతకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట చెబుతున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. అనంతపురంలో నారాయణ కళాశాలలో ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నా, విద్యార్థులు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు నారాయణ కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏమిటన్నారు. తమ బిడ్డ ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై తండ్రి ఫిర్యాదు ఇచ్చినా పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సర్దార్ పాపన్న సేన జిల్లా అధ్యక్షుడుగా నవీన్

**హిందూపురం రూరల్, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**



స్థానిక మునిసిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన నవీన్ (లాయర్ చంటి) సర్దార్ పాపన్న సేన శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైయ్యారు. ఈ సంధర్భంగా ఈడిగ నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం వుంచి సర్దార్ పాపన్న సేన శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గర్విస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా పంజాల జైహింద్ గౌడ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్న అన్నారు. హైదరాబాద్ కార్యాలయంలో పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ పాపన్న సేన జాతీయ అధ్యక్షులు గౌడ్ చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని తీసుకున్నానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని సర్దార్ పాపన్న విగ్రహాన్ని జిల్లాలో ప్రతిష్టించడానికి సన్నాహాలు మొదలు పెడుతున్నానని తెలిపారు. ఈడిగ గౌడ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య రాజ్ గౌడ్, తీగల రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నవీన్‌కు ఎమ్మెల్సీ మహమ్మద్ ఈక్బాల్, అడ్వకేట్ ఇందాధ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్‌బీకేలలో చిరుదాన్యాలు సేకరణ : ఏడీఏ



**అమరాపురం, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :**
పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో రైతులు పండించిన చిరుదాన్యాలను ఆయా రైతుభరోసా కేంద్రాలలో దాన్యాలు సేకరణకు శ్రీకారం చుట్టినట్లు మడకశిర వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణ మీనన్ తెలిపారు. దీనిలో భాగంగానే బుధవారం మండలంలోని శివరం రైతు భరోసా కేంద్రంలో రైతులు పండించిన చిరుధాన్యాలు రాగుల సేకరణపై మండలంలోని రైతులకు, రైతు భరోసా కేంద్ర అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన చిరుదాన్యాలు రాగులు, తదితర దాన్యాలను భయట మార్కెట్‌లో అమ్మి రైతు కష్టాన్ని దళారుల పాలు చేసుకోవద్దని, రైతులు పండించిన పంటలను నేరుగా ఆయా రైతు భరోసా కేంద్రాలలోనే రైతులు ముందుగానే నమోదు చేయించు కోవాల్సిందిగా ఆయన కోరారు. పండించిన దాన్యాలను ప్యాకింగ్ చేసేందుకు గోణి సంచులను సరఫరా చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నారాయణ్ నాయక్ తెలిపారు. అంతేకాకుండా రైతు దక్కరికేవెళ్లి సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ సురేష్, మండల వ్యవసాయ అధికారి పి.మంజునాథ్, ఏఈఓ అమర్నాథ్ రెడ్డి, రైతులు, రైతు భరోసా కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

# కలప దోపిడీ

**- పట్టించుకొని అటవీ శాఖ అధికారులు**





**చిలమత్తూరు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** మండలంలో కలప దోపిడీ యతెత్సగా సాగిపోతోంది.. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు పెద్ద పెద్ద వృక్షాలు ఎక్కడ పడితే అక్కడ నరికి వేస్తూ స్థానిక హోటల్ కు తరలిస్తున్నారు. అందులో భాగంగా కొడికొండ చెక్ పోస్ట్ వద్ద గల గంగోత్రి రెస్టారెంట్ డాబాలో వేప, కానుగ, చింత మొదలైన వృక్షాలకు సంబందించిన కలపను వినియోగిస్తున్నారు. పెద్ద పెద్ద రెస్టారెంట్లో కూడా గ్యాస్ వినియోగిస్తున్నారు. అయినా గంగోత్రి హోటల్ నిర్వాహకులు కలపను విపరీతంగా వాడడం పై చర్చనీయాంశంగా మారింది. 44వ నంబర్ జాతీయ రహదారి హోటల్ సమీపంలోనే ఫారెస్ట్ చెక్ పాయింట్ ఉన్న ఏమాత్రం పట్టించుకోవడం గమనార్హం. ఒక మొక్క వృక్షంగా మారాలంటే ఏళ్లు సమయం పడుతుంది. అయితే ఇలాంటి వారు నిర్లక్ష్యం కారణంగా తమ స్వలాభం కోసం విలువైన వృక్ష సంపదను సర్వనాశనం చేస్తున్నారు మండలంలో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్న కారణంగా కలపను అక్రమ రవాణా చేస్తున్నారన్న విషయం తెలిసిన అటవీ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వినపడుతున్నాయి.

# ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా చంద్రమౌళి బాధ్యతలు



**ఉరవకొండ, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** పట్టణంలో పనిచేస్తున్న ఎంపీడీఓ అమృతరాజు జిల్లా పరిషత్ కార్యాలయంకు బదిలీ కావడంతో వజ్రకరూరు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఉన్న చంద్రమౌళిని ఉరవకొండ ఎంపీడీఓగా జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. దీంతో బుధవారం ఆయన ఉరవకొండ ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీడీవో సిబ్బంది స్వాగతం పలికారు.

# బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**విడపనకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలోని బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఐదవ వార్డు బీసీ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆ కాలనీవాసులు విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతిభీంరెడ్డి, సర్పంచ్ సుశీల ఉమాశంకర్ దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో ఎంపీపీ మాట్లాడి ఆ కాలనీకి ఎనిమిది విద్యుత్ స్తంభాలును మంజూరు చేయించారు. ఆకాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే విద్యుత్ లైన్లు కూడా లాగుతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు మాట్లాడుతూ దాదాపు 8 సంవత్సరాల నుండి కర్రల సహాయంతో విద్యుత్ వైర్లులాక్కొని విద్యుత్ ఉపయోగించుకునేవారమన్నారు. ప్రజాప్రతినిధుల అధికారుల వల్ల మాకాలనీకి కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారన్నారు. త్వరలోనే విద్యుత్ లైన్లు లాగుతామని తెలిపినందుకు బీసీ కాలనీవాసులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఓబులేష్, హంపయ్య, ప్రసాద్, ఉమాశంకర్, సురేష్ యాదవ్, వెంకటేష్, రామన్న, రామాంజనేయులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన వశిష్ట స్కూల్ విద్యార్థులు



**ఓబులదేవర చెరువు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** క్రీడల్లో ఓబులదేవర చెరువు వశిష్ట స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జుట్టుకు ఎంపిక అయినట్లు కళాశాల కరస్పాండెంట్ పిట్ట శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వారోత్సవాలపై కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో వశిష్ట స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గెలుపొంది మెడల్ సాధించడమే కాకుండా జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని ప్రతి విద్యార్థిని విద్యార్థి పోటీ తత్వం అలవర్చుకొని చదువులోనూ క్రీడలను రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జయసింహారెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన అండర్-14 100మీటర్ల పరుగు పందెంలో యశోద అన్న విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సొంతం చేసుకోవడమే కాక జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల కొనకొండ్లలో జరిగిన అండర్-14 క్రికెట్ విభాగంలో అభినయ్ అన్న విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్-14 క్రికెట్ విభాగంలో జాతీయ జట్టులో చోటు సంపాదించినట్లు ఆయన తెలిపారు. అలాగే భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ విభాగంలో జరిగిన కోకో కబడ్డీ పోటీల్లో పాఠశాల విద్యార్థులు బాలుర జుట్టు రన్నరప్‌గా నిలవడం జరిగిందని అన్నారు. అలాగే ఐఐటి ఎగ్జామ్ లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించారు, క్రీడల్లో విద్యార్థుల ఇంతటి విజయానికి కారణమైన వశిష్ట పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబుని కదిరి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అభినందించారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శివశంకర్రెడ్డి జయసింహ రెడ్డి అభినందించారు.

# రానున్నది హస్తపాలనే..!

**- వైసీపీ పనైపోయింది - ఆరు సూత్రాలతో అభివృద్ధి**
**- గెలుపు గుర్రాలకే టికెట్లు - మీడియా చైర్మన్ తులసి రెడ్డి**



**ముదిగుబ్బ, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. బుధవారం ఆ పార్టీ మండల కన్వీనర్ నిసార అహ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పనైపోయినట్లేనని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యము చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని చెప్పారు. జగన్ సర్కారులో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూద, డ్రగ్గాంధ్రప్రదేశ్‌గా మారి పోయిందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, శాండ్, వైన్, బియ్యం ఎర్రచందనం మాఫియాలు రాజ్యమేలుతు న్నాయని వివరించారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని, స్వగృహప్రవేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన జీవిత ఆశమని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పదే పదే చెప్పే వారిని ఆయన సాధన కోసం అందరం చేయి చేయగలుగుతామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభివృద్ధికి పాటుపడుతామ న్నారు. రైతులు ప్రతి ఏటా పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్ట పోతున్నరని అందుకోసం మూడు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్నారు. అలాగే కేవలం 500 రూపాయలకే వంటగా సిలిండర్ సరఫరా చేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 6వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేస్తామన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ తో సహా విభజన చట్టంలో పేర్కొనబడిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారో ప్రజలకందరికీ తెలుసన్నారు. వివేకా కుమార్తె తెచ్చిన ఒత్తిడి మేరకు ఈ కేసులో సీబిఐ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందని చెప్పుకోచ్చారు. అలాగే గెలుపు గుర్రాలకే తాము రానున్న ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ధర్మవరం ఇన్‌చార్జ్ అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, నాయకులు శ్రీహరి ప్రసాద్, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ప్రభాకర్, శివయ్య, వెంకటేష్, నారాయణస్వామి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం



**గుంతకల్లు, ఫిబ్రవరి 08, మనంన్యూస్ :** పట్టణంలోని 7 వార్డు కౌన్సిలర్ లింగన్న అధ్యక్షతన రెండవరోజు నిర్వహిస్తున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అనేక సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరి0చారు. నవరత్నాల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందుతున్న విషయాన్ని వారి నుండి అడిగి తెలుసుకున్నారు. రాబోవు సార్వత్రికల ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, వైస్ చైర్ పర్సన్లు, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్ లింగన్న, సుంకప్ప, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జింకల రామాంజనేయులు, మార్కెట్ చైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమ లింగప్ప, సాంబ, మహదేవ్, ప్లేయింగ్ బాబు, నూర్ నిజామి, ఎద్దుల శంకర్, త్యాగరాజు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డ్ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.